APTEL/25/A2326

# ప్రజలకు చేరువ
సామాన్యుడి ఆయుధం



సంపుటి : 1 | సంచిక : 9 | ఒంగోలు | గురువారం 11-9-2025 | ఎడిటర్ : కుమార్ | పబ్లిషర్ : నరాల మురళి | పేజీలు : 4 | వెల : రూ. 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar

### నేపాల్‌లో యువకులు ప్రాణాలు
## కోల్పోవడం హృదయవిదారకం
### శాంతికి మద్దతు ఇవ్వాలి : ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, ప్రజలకు చేరువ ప్రతినిధి :** నేపాల్‌లో చోటుచేసుకుంటున్న హింసాత్మక ఘటనలు హృదయవిదారకమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అనేక మంది యువత ప్రాణాలు కోల్పోవడంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆ దేశంలోని సోదర, సోదరీమణులు శాంతికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నేపాల్ పరిణామాలపై మిగతా 2లో

## భారత్‌తో చర్చలకు సిద్ధం
### మోదీతో మాట్లాడేందుకు ఎదురుచూస్తున్నా: ట్రంప్



**వాషింగ్టన్ :** భారత్‌తో వాణిజ్య చర్చలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇన్నాళ్లు బెదిరింపులతో భారత్‌ను కాళ్ల బేరానికి తేవాలనుకున్న ట్రంప్, తాజాగా అలాంటి పద్ధతికి స్వస్తిపలికినట్లు తెలుస్తోంది. ఇటీవల భారత్–అమెరికా సంబంధాలు మిగతా 2లో

### రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని
## కాపాడే ఉద్దేశం మోదీ, షాకు లేదు
### ప్రధాని మోదీ, అమిత్ షాలపై తీవ్ర విమర్శలు చేసిన ఖర్గే



**న్యూఢిల్లీ, ప్రజలకు చేరువ ప్రతినిధి :** రాజ్యాంగాన్ని సురక్షితంగా ఉంచడం, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్దేశం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలకు లేదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జు ఖర్గే ఆరోపించారు. గుజరాత్ మిగతా 2లో

# కూటమితో బంగారు భవిష్యత్తు



**'కలిసి పోటీ చేశాం**
**కలిసి పాలన చేస్తున్నాం**
**కలిసే ఉంటాం'**

**సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం**

**కాదు ప్రజల జీవన ప్రమాణం పెరగాలి**

**దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు**

**ఆటోమిత్ర పేరిట రూ.15000**

**అనంతపురం, ప్రజలకు చేరువ ప్రతినిధి :**
రామ రాజ్యంలో ప్రజలు పొందిన సుపరిపాలన అందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని అనంతపురంలో నిర్వహించిన సూపర్ సిక్స్–సూపర్‌హిట్ బహిరంగ సభలో సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాయలసీమ ఇక రాళ్ల సీమ కాదన్న సీఎం రతనాల సీఎం అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రినైనా తానూ సామాన్యుడినే అన్న చంద్రబాబు ఎమ్మెల్యేలు కూడా దర్జాలు, ఆర్భాటాలు వీడి సామాన్యుల్లా ప్రజలతో మమేకం కావాలని దిశానిర్దేశం చేశారు. రాయలసీమ రాజకీయ ముఖచిత్రం మారుతోందన్న సీఎం రాబోయే ఎన్నికల్లో ఆ ప్రాంతంలో 52కి 52 అసెంబ్లీ సీట్లు గెలిచితీరుతామని ధీమా వ్యక్తం చేశారు. రప్పా రప్పా అని విర్రవీగినందుకే పులివెందులలో ప్రజలు వైఎస్సార్సీపీ బెండు తీసి పక్కన పెట్టారని గుర్తు చేశారు. అలానే దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు ఆటోమిత్ర పేరిట రూ.15000 ఆర్థిక సాయం అందించనున్నట్లు సీఎం ప్రకటించారు.

అనంతపుర వేదికగా సూపర్ 6 – సూపర్ హిట్ పేరిట నిర్వహించిన భారీ బహిరంగ సభ బంపర్ హిట్ అయ్యింది. నేల ఈనిందా అన్నట్లుగా జనసునామీ అనంతపురానికి పోటెత్తింది. మధ్యాహ్నం వరకూ అంతంతమాత్రంగా ఉన్న సభా వేదిక భోజనాల అనంతరం కేవలం అరగంట వ్యవధిలోనే ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. అభిమానుల ఉత్సాహాన్ని అదుపు చేయడం నేతలకు కష్టతరమైంది. సీఎం చంద్రబాబు సభా ప్రాంగణానికి వచ్చే సమయంలో అభిమానులు ఒక్కసారిగా ఆయన కాన్వాయ్ మీదకు దూసుకొచ్చారు. అభిమానుల్ని నియంత్రించలేక పోలీసులు ఇబ్బంది పడ్డారు. పోలీసులను వారిస్తూ శ్రేణులకు అభివాదం చేస్తూ సీఎం ముందుకు సాగారు. విద్యుత్ స్తంభాలు ఎక్కి పార్టీ కండువాలు తిప్పుతూ అభిమానుల అత్యుత్సాహం ప్రదర్శించారు. కిందకు దిగాలని పవన్ కల్యాణ్, పయ్యావుల కేశవ్?లు పదే పదే విజ్ఞప్తి చేశారు.

**ఆటోడ్రైవర్లకు రూ.15000 ఆర్థికసాయం:** అభిమానుల చప్పట్లు, కేరింతల మధ్య గత 15 నెలల్లో అమలు చేసిన ప్రతీ పథకం సూపర్ హిట్ అంటూ సీఎం చంద్రబాబు తన ప్రసంగం కొనసాగించారు. అన్ని అంశాలను ప్రస్తావిస్తూ ఆయన ప్రసంగం సాగింది. సంక్షేమం సూపర్ హిట్ అయ్యిందంటూ ప్రజలతోనే చెప్పిస్తూ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. ఎవరూ ఊహించని విధంగా ఆటోడ్రైవర్లకు రూ.15000 ఆర్థికసాయం ప్రకటించారు. వివిధ అంశాలపై దుష్ప్రచారం చేస్తున్న వైఎస్సార్సీపీకి గట్టి కౌంటర్ ఇచ్చారు. పార్టీ కార్యాలయాలు మూసుకుని సోషల్ మీడియా కార్యాలయాలు తెరుచుకున్నారని విమర్శనాస్త్రాలు సంధించారు. అహకారంతో విర్రవీగొద్దంటూ కూటమి ఎమ్మెల్యేలకు సుతిమెత్తగా చురకలంటించారు. కూటమి ఐక్యత గురించి సభా వేదికగా మరింత స్పష్టతనిచ్చారు. మళ్లీ వైకుంఠపాళి వద్దు, కూటమి ఉంటే ఏపీకి బంగారు భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. కలిసి పోటీ చేశాం – కలిసి పాలన చేస్తున్నాం – కలిసే ఉంటామన్నారు. గత ఎన్నికల్లో 45 అసెంబ్లీ స్థానాల్లో కూటమిని గెలిపించి రాయలసీమ ప్రజలు తమ నమ్మకాన్ని నిజం చేసారని సీఎం తెలిపారు. 15 నెల పాలనతో మిగతా 2లో

### గంజాయి విక్రేతలపై
## పిట్ ఎన్డీపీఎస్ అస్త్రం
### ఇప్పటివరకు 11 మందిపై ప్రయోగం



**అమరావతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :**
గంజాయి మనిషి ప్రవర్తనను ఉగ్రంగా మార్చేస్తుంది. ఈ మత్తు అన్ని వయసుల వారిని తన గుప్పిట్లోకి లాక్కుంటుంది. కొందరు తెలియని ఆనందంలో గంజాయిని గుప్పుమనిపిస్తూ జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. మరోవైపు ఆ మత్తులో వీరంగం చేసేవారే అధికమవుతున్నారు. ఎవరైనా ప్రశ్నించినా, ఏదైనా చెప్పినా వారిపై దాడులు తెగబడుతున్నారు. దీంతో పోలీసులు మత్తు పదార్థాల కట్టడిపై దృష్టి సారిస్తున్నారు. మత్తు పదార్థాల రవాణా కట్టడికి విజయవాడ నగర కమిషనరేట్ పరిధిలో కఠిన చర్యలు తీసుకుంటున్నారు. గంజాయి, డ్రగ్స్ రవాణా చేస్తూ ఎక్కువ సార్లు పట్టుబడిన వారిని గుర్తించి పిట్ ఎన్డీపీఎస్ (ప్రివెన్షన్ ఆఫ్ ఇల్లిసిట్ ట్రాఫిక్ ఇన్ నార్కొటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్, 1988) ప్రయోగిస్తున్నారు. ఎన్డీపీఎస్ మిగతా 2లో

## ఫలించిన లోకేశ్ కృషి
### నేపాల్ నుంచి తొలివిడతగా 22మంది తరలింపు



**అమరావతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :** నేపాల్ అల్లర్ల నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న ప్రతీ తెలుగువాడిని స్వస్థలాలకు చేర్చే బాధ్యత తీసుకున్నామని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ మేరకు మంత్రి నారా లోకేశ్ కృషి ఫలించింది. నేపాల్ బాధితులలో తొలివిడతగా బిహార్ బార్డర్‌కు 22 మందిని తరలించారు. గురువారం నేపాల్ బాధితుల తరలింపునకు రంగం సిద్ధమైంది. కాఠ్‌మాండూ నుంచి ప్రత్యేక విమానాల ఏర్పాటు చేశారు. నేపాల్ బాధితులకు మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. సీఎస్, మిగతా 2లో

## ఈపిటీఎస్ పోర్టల్‌లో డాక్యుమెంట్ల అప్లోడ్ తప్పనిసరి



### జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

**రాజమహేంద్రవరం,ప్రజలకు చేరువ ప్రతినిధి :** జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సర్క్యులర్లు, ప్రభుత్వ ఉత్తర్వులు తదితర డాక్యుమెంట్లు తప్పనిసరిగా ఈ పి టీ ఎస్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడుతూ, గురువారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో సమీక్ష జరగనున్నందున అన్ని శాఖలు పెండింగ్‌లో ఉన్న మిగతా 2లో

### విశాఖ స్టీల్ ప్లాంట్‌లో
## ఉక్కు మహిళ!
### క్లిష్ట పరిస్థితుల్లోనూ హెచ్‌ఆర్ విభాగానికి బాధ్యతలు




**విశాఖపట్నం, ప్రజలకు చేరువ ప్రతినిధి :** విశాఖ స్టీల్ ప్లాంట్ సంస్కర ణల్లో భాగంగా కార్మికుల తొలగింపు, స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్)లతో క్లిష్ట పరిస్థితులు నెలకొన్నాయి. అలాంటి సమయంలో మానవ వనరుల విభాగానికి బాధ్యతలు నిర్వర్తించడం కత్తిమీద సామే. కానీ ఆ సవాళ్లను ఉక్కు సంకల్పంతో అధిగమిస్తున్నారు నల్లి భాను. ఆ సేవలకు ఇండియన్ స్టీల్ అసోసియేషన్(ఐఎస్ఏ) నుంచి 'వింగ్స్ ఆఫ్ స్టీల్' పేరుతో ఈ ఏడాది జెండర్ డైవర్సిటీ అవార్డును దిల్లీలో అందుకున్నారు భాను. ఆ ప్రయాణం ఆమె మాటల్లోనే. మాది తూర్పుగోదావరి జిల్లా. నాన్న భాస్కరరావు నీటిపారుదల విభాగంలో చీఫ్ ఇంజినీరుగా చేసి రిటైరయ్యారు. మేం నలుగురు పిల్లలం. 'ఏదైనా సొంతగా మనమే చేసుకోవాలి' అని ప్రోత్సహించేవారు నాన్న. మా అమ్మకి పిల్లలు బాగా చదువుకోవడం, ఉద్యోగం చేయడం అంటే ఇష్టం. కాకినాడ జేఎన్‌టీయూలో ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ ఫైనల్ ఇయర్‌లో ఉండగానే స్టీల్ ప్లాంటులో ఉద్యోగానికి ఎంపికయ్యాను. మేనేజ్‌మెంట్ ట్రైనీ(టెక్నికల్)గా నా మిగతా 2లో

### కనిగిరి ఆర్టీసీడిపో

# అభివృద్ధికి నిధులివ్వండి

**ఆర్టీసీ ఎండి, జోనల్ చైర్మన్‌ను కలిసిన చైర్మన్ గఫార్**




(కనిగిరి ప్రజలకు చేరువ ప్రతినిధి)

కనిగిరి ఏపీఎస్ఆర్టీసీ డిపో అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు మంజూరు చేయవల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం కనిగిరి ఆర్టీసీ డిపో పరిశీలనకు విచ్చేసిన ప్రజా రవాణా శాఖ కమిషనర్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ద్వారక తిరుమలరావు మరియు నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డిని కలిశారు. కనిగిరి ఆర్టీసీడిపో చాలా పురాతనమైనందున మరియు ఆదాయంలో వచ్చే డిపోలల్లో అగ్రగామిగా ఉన్నది కనుక ఆర్టీసీ డిపో పై ప్రత్యేక దృష్టి వహించి ప్రత్యేక నిధులు మంజూరు చేసి గ్యారేజీలోని ప్రాంగణమును సిమెంట్ కాంక్రీట్ తో పూర్తి చేయాలని కోరారు. యాత్ర ప్రదేశాలైన తిరుపతి మరియు శ్రీశైలం లాంటి ప్రాంతాలకు బస్సులు ఏర్పాటు చేసి డిపో అభివృద్ధికి సహకరించాలని లిఖిత పూర్వకంగా కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని వారు భరోసా ఇచ్చారు.

### జైతవరం జంక్షన్‌లో

# సీసీ కెమెరా ఏర్పాటు



**చీడికాడ, ప్రజలకి చేరువ ప్రతినిధి :** మండలంలోని బైలపూడి జైతవరం జంక్షన్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. బైలపూడి కూటమి నాయకులు, జనసేన చీడికాడ మండల అధ్యక్షులు జి.వి.మూర్తి, బైలపూడి సర్పంచ్ సత్యనారాయణ, ఎంపీటీసీ ప్రసాద్, టీడీపీ గ్రామ అధ్యక్షులు గణపతి ల ఆర్థిక సహకారంతో, చీడికాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ ఆధ్వర్యంలో ఐదు కిలోమీటర్ల వరకు రికార్డు చేయగల సామర్థ్యం కలిగిన హై విజన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు, దొంగతనాలు జరగకుండా, అనుమానితులు సంచరించకుండా ఈ సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని, గ్రామ ప్రజల భద్రత కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింత ప్రోత్సాహం పొందాలన్నారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందించి, గ్రామ అభివృద్ధి, భద్రత కోసం ఇలాంటి సహాయ సహకారాలు అందించాలని ఆకాంక్షించారు.

### అక్షరం ద్వారా నిరక్షరాసులను

# అక్షరాసులుగా చెయ్యవచ్చు



**పొదిలి ప్రజలకు చేరువ ప్రతినిధి**

బుధువారం పొదిలి మండలం వెలుగు ఆఫీస్ నందు ఉల్లాస్(అక్షర ఆంధ్ర) పైన వివోఏలకు మరియు వాలంటరీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో ఏపిడి లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ మహిళల్లో ఎవరైతే చదువు లేని వారూ ఉన్నారో వారందరికీ రాత్రిపూట స్కూల్ పెట్టి చదువు చెప్పించాలని తెలపడం జరిగింది, ఎంపీడీవో శోభన్ బాబు మాట్లాడుతూ ప్రతి గ్రామం నందు పదిమంది కలిపి ఒక వాలంటీర్ టీచర్ ని ఏర్పాటు చేసి ఆ పదిమందికి స్కూల్ నడిపించాలని రాత్రి ఒక గంట స్కూలు పెట్టి వారి నా అక్షరాలుగా చేయాలని పిలవడం జరిగింది, అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్ వెంకట్ రెడ్డి ఈ కార్యక్రమం మొత్తం ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నుంచి మానిటరింగ్ చేయడం జరుగుతుందని తెలపడం జరిగింది, ఏజీఎం శ్రీనిధి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ శ్రీనిధిలో కొత్తగా లోన్లు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలపడం జరిగింది. ఏపీఎం కె గోపాల కృష్ణ, ఎల్సీ నాగభూషణం శ్రీనిధి మేనేజర్ సులోచన, CCలు, మండల సమైక్య అధ్యక్షురాలు మెహరున్నిషా, ఓబి మెంబర్స్ పాల్గొనడం జరిగింది. ఇందులో అక్షరాంధ్ర బుక్స్ పంపిణీ చేయడం జరిగింది.

# యూరియా అవుట్ రీచ్ కార్యక్రమం






**మర్రిపూడి, ప్రజలకు చేరువ ప్రతినిధి :** మర్రిపూడి మండలంలోని మర్రిపూడి, కూచిపూడి గ్రామాల్లో బుధవారం మండల వ్యవసాయ అధికారి సి హెచ్. వెంకటేష్ ఆధ్వర్యంలో "యూరియా అవుట్ రీచ్" కార్యక్రమం నిర్వహించి రైతులకు యూరియా వినియోగం మరియు లభ్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల స్పెషల్ ఆఫీసర్ పద్మ శ్రీ గారు మాట్లాడుతూ యూరియా ఎరువు మర్రిపూడి మండలంలో ఎక్కడా కొరత లేదని, రైతులకు కావలసిన ఎరువులు ప్రైవేట్ దుకాణాలు మరియు రైతు సేవ కేంద్రాల ద్వారా అవసరమైన మేరకు అందజేస్తామని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలియజేస్తూ ఎక్కడైనా ఇబ్బందులు కలిగితే అధికారులకు తెలియజేయాలని ఆమె తెలిపారు. స్థానిక మండల వ్యవసాయ అధికారి సి హెచ్. వెంకటేష్ మాట్లాడుతూ యూరియా ఎరువులను పంటలలో అధికంగా వాడటం వల్ల భూమి యొక్క భౌతిక, రసాయన లక్షణాలు దెబ్బతింటాయని, ఇది నేల ఆరోగ్యం మరియు పంట దిగుబడిపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. యూరియా అధిక వినియోగం వలన కలిగే నష్టాలను వివరించారు.

**నేల ఆరోగ్యం దెబ్బతినడం:** అధిక యూరియా వాడకం వల్ల నేల యొక్క భౌతిక మరియు రసాయన లక్షణాలు దెబ్బతింటాయి. నేల యొక్క నీటి నిలుపుదల సామర్థ్యం మరియు పోషకాలను గ్రహించే శక్తి తగ్గుతుంది.

**సూక్ష్మజీవుల నాశనం :** నేలలోని పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు నశిస్తాయి, దీనివల్ల పోషకాలు మొక్కలకు అందకుండా పోతాయి.

**భూమి చౌడుబారదం :** యూరియా అధికంగా వాడితే, నేల చౌడుబారిపోతుంది, ఇది పంటల పెరుగుదలకు అనుకూలం కాదు.

**తెగుళ్ల మరియు చీడపీడల బెడద :** యూరియా అధికంగా వాడటం వలన పంటలు ఎక్కువ పచ్చగా మరియు మెత్తగా తయారవుతాయి, దీని వలన తెగుళ్ల మరియు చీడపీడలు సోకే అవకాశం పెరుగుతుంది.

**పెట్టుబడుల పెరుగుదల :** అధిక యూరియా వాడకం వలన ఎరువుల కోసం పెట్టుబడులు పెరిగి, రైతులకు లాభాలు తగ్గుతాయి.

**పర్యావరణ సమస్యలు :** యూరియా అధికంగా వాడటం వలన నత్రజని కాలుష్యం మరియు పర్యావరణానికి హాని కలుగుతుంది.

**నివారణ మార్గాలు :** సేంద్రియ ఎరువులు వాడటం, పచ్చిరొట్టెలు వేసి దున్నడం, పశువుల ఎరువు వాడటం వంటివి చేయడం ద్వారా నేలలో సేంద్రియ కర్బనం పెంచాలని, భూసార పరీక్షలు చేయించి, అవసరమైన ఎరువులను మాత్రమే వాడాలని, యూరియాను మోతాదుకు మించి వాడకూడదని పంటలకు అవసరమైన ఇతర పోషకాలను కూడా అందించాలని, రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి జీవన ఎరువులు పచ్చిరొట్టె ఎరువులు నానో ఎరువులపై రైతులు దృష్టి సారించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జనార్ధన్, ఇంచార్జ్ ఎంపీడీఓ నాగూర్ వాలి, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు చిరంజీవి, కోటిరెడ్డి రైతులు పాల్గొన్నారు.



### పిడుగు పడి ఓ వ్యక్తి మృతి

# ఇద్దరికీ గాయాలు

**కొం[illegible], ప్రజలకి చేరువ :** మండలంలోని కట్ట వారి పాలెం గ్రామంలో పిడుగు పడి బెజవాడ రామారావు అనే వ్యక్తి మృతి చెందగా మరో ఇద్దరికి గాయాలు అవడం జరిగింది. గొర్రెలు గొర్రె లను పెంపకం కోసం పొలాలు వద్దకు తీసుకువెళ్లగా ఒకసారి వర్షం రావ డంతో మృతి చెందిన వెంకటేశ్వర్లు, గాయపడిన వారు చెట్టు కింద ఉండడంతో ఒక్కసారి పిడుగు పడటం జరిగింది. దీంతో వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న అధికారులు పోలీసులు హుటాహుటన సంఘటన స్థలానికి చేరుకొని పిడుగు పడిన ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ వర్షాలు పడినప్పుడు ఎవరు కూడా చెట్టు కింద ఉండ కూడదని ఎన్నిసార్లు అధికారులు హెచ్చరించిన కూడా కొంతమంది ప్రజలు చెట్ల కింద ఉండడం జరుగుతుంది దీంతో కొన్నిసార్లు ప్రమాదం సంభవించడం జరుగుతుంది కావున ప్రతి ఒక్కరు వర్షాలు పడినప్పుడు సురక్షితమైన ప్రాంతాలకి చేరుకోవాలని వారు ప్రజలకు తెలియజేశారు. ఏదైనా ప్రమాదం జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే అధికారులు లేదా 100కు డయల్ చేయవచ్చని వారు తెలియజేశారు.

### నూకసాని బలాజికి ఎస్టీఆర్

# జన్మదిన శుభాకాంక్షలు



**హనుమంతుని పాడు, ప్రజలకి చేరువ ప్రతినిధి** ఏ పి ఎస్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియు ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ నూకసాని బాలాజీకి హనుమంతునిపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అయిన మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవడమే కాకుండ మంచి మంచి పదవులు అలంకరించాలని తిరుపతిరెడ్డి ఆకాక్షించారు. ఈయన వెంట కూరాకు ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కూరాకు వెంకట్, యూనిట్ కన్వినర్ రాజారాంరెడ్డి, మండల కార్యదర్శి చీకటి వెంకట సుబ్బయ్య గ, వీరంపురం సర్పంచ్ వెంకటనారాయణ తదితరులు బాలాజికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### సింగరాబోట్లవారి వారి పాలెం చౌట పాలెం గ్రామాల్లో

# పొలం పిలుస్తుంది కార్యక్రమం





**పొన్నలూరు, ప్రజలకి చేరువ ప్రతినిధి :** పొన్నలూరు మండలంలోని సింగరాబోట్లవారి పాలెం చౌటపాలెం గ్రామాలలో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పొన్నలూరు మండల స్పెషల్ ఆఫీసరు మరియు నీటి పారుదల సూపరింటెండెంట్ ఇంజినీర్ ఒంగోలు డి. వరలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం యూరియా మండలంలో 27టన్నులు అందుబాటులో ఉన్నాయని, కావలసిన రైతులకి అవసరం మేరకు పంట సాగును బట్టి రైతు సేవా కేంద్రంలో లేదా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా లేదా ప్రవేటు డీలర్లు ద్వారా అందుబాటులోకి తెచ్చి రైతులందరికీ అందేలా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. యూరియా మరియు రసాయనిక ఎరువులను భూసార పరీక్షలు ఆధారంగా అవసరానికి మించి వాడకూడదని, పైపాటుగా నానో యూరియా, నానో డి ఏ పి వాడుకోవాలని సూచించారు. పచ్చి రొట్టె ఎరువుల ద్వారా భూసారాన్ని వృద్ధి చేసుకోవాలని తెలిపారు, నల్ల బెర్లి పొగాకు సాగు చేయకూడదని సూచించారు. మండల వ్యవసాయాధికారి వి.రాము మాట్లాడుతూ, గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా ప్రతి పంటను ఈ పంట ద్వారా పంట నమోదు చేయాలని అలాగే ఖరీఫ్ ,రబీ సీజన్లో వేసే ప్రతి కౌలు రైతు మీ సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులకు మీరు వేసే పంటను తెలియజేసి గ్రామ రెవెన్యూ అధికారులు ద్వారా కౌలు ధ్రువీకరణ పత్రాలను పొందవచ్చునని, తద్వారా రాబోయే రోజుల్లో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు, ధాన్యం అమ్ముకోవడానికి, ప్రకృతి వ్యాపారిత్యాల వల్ల వచ్చే పంట నష్టం లేదా పంట పండకపోతే ఇన్సూరెన్స్, బ్యాంకు నుండి పంట రుణాలు అన్నదాత సుఖీభవ వంటి పథకాలను పొందవచ్చునని తెలియజేశారు. మండల తహశీల్దార్ వి పుల్లారావు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ లో లబ్ధి పొందని రైతులు చనిపోయిన వారు, తప్పుగా ఆధార కార్డ్ లింక్ అయినవారు, బ్యాంక్ నందు ఎన్పిసిఐ కాని రైతులు మీ సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులు లేదా గ్రామ రెవెన్యూ అధికారులను సంప్రదించి సచివాలయంలో సరిచేసుకోవాలి సూచించారు. రైతులు ముందు చూపుగా అధిక నిల్వలో యూరియాను నిల్వ చేసుకోకూడదు అని తెలియజేసారు. మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి డాక్టర్ పి. సుజాత మాట్లాడుతూ అధిక యూరియా, రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూసారం దెబ్బతినడం కాకుండా మన ఆరోగ్యం దెబ్బతిని క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. కావున ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో జీవన ఎరువులు వేసి పంటలు సాగు చేయాలని సూచించారు. పై కార్యక్రమంలో సింగరబొట్ల వారిపాలెం ,గ్రామ వ్యవసాయ సహాయకులు కె. చంద్రిక ఏఈఓ. సుధీర్ , పంచాయతీ సెక్రటరీ వి. గీత చౌట పాలెం గ్రామ వ్యవసాయ సహాయకులు పి. సుప్రజ ప్రియాంక, పంచాయతీ కార్యదర్శి టి. శివా రెడ్డి, డిప్యూటీ ఎంపి డిఓ సుబ్రమణ్యం, ఉపాధి హామీ సిబ్బంది ఇంజనీరింగ్ కన్సల్టెంట్ ఎస్. కోటేశ్వరరావు, టీ ఏ. రవికుమార్, రైతులు పాల్గొన్నారు.

### సీతారాం ఏచూరికి ఘన నివాళులర్పించిన

# సిపిఎం నాయకులు



**హనుమంతునిపాడు/కనిగిరి ప్రజలకిచేరువ ప్రతినిధి**

సిపిఎం అఖిలభారత మాజీ కార్యదర్శి కామ్రేడ్స్ సీతారాం ఏచూరి చిత్ర పఠనికి హనుమంతుడు మండల సిపిఎం పార్టీ నాయకులు పూలమాలలువేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బడుగు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలోని లౌకిక శక్తులన్నిటిని ఏకతాటిపై నిలబెట్టినటువంటి ఘనత కామ్రేడ్ సీతారాం ఏచూరి దన్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా దేశ విచ్ఛిన్న శక్తులకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం రాజ్యాంగ హక్కుల రక్షణ కోసం రాజ్యాంగం పై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించి దేశంలో ఒక రాజకీయ ప్రత్యాన్మ య మార్గాన్నిచిన్న అటువంటి రాజకీయ తత్వవేత్తగా కొనియాడినారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి కత్తి ఏబు, సూరెడ్డి రమణారెడ్డి, అంద్రా వినయ్, గురునాథం, రాములు, గూడూరు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

### మరమత్తులకు గురైనా

# సాగర్ పైపులు

**త్రాగెందుకు నీరు లేక ఇబ్బదులు పడుతున్న పట్టణ ప్రజలు**

**త్వరలో నీరుఇస్థామన్నా ఎన్ఏపి అధికారులు**



**పొదిలి, ప్రజలకు చేరువ ప్రతినిధి**

పొదిలి పట్టణ సమీపంలోని మల్లవరం -కుంచెపల్లి రహదారి పక్కన ఉన్న సాగర్ పైప్ లైన్ మరమత్తులకు గురి కావడంతో సాగర్ జలాలు కొన్ని రోజులుగా పొదిలిపట్టణానికి ఆగిపోయాయి. ఈ క్రమంలో త్రాగెందుకు నీరు లేక పొదిలి పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాగర్ నీరు క్రమంతప్పకుండ వచ్చేటప్పుడే పట్టణంలోని కొన్ని ప్రాంతాలల్లో నీటికి కరువు వారానికి ఒక్కగంటకూడ రావు అలాంటిది మరమత్తులు అంటే కనీసం వారం, పది రోజులు పట్టవచ్చు. అయితే కరెంట్ పోల్స్ వేసే క్రమంలో పైపులు పగిలిపోయాని వాటని మరమత్తు లు చేపిస్తున్నట్లు ఎన్ఏపి అధికారులు తెలిపారు. పైపులైన్ మరమత్తులు పూర్తి అవు తునంగనే పట్టణ ప్రజలకు సాగర్ జలాలు అందిస్తామని తెలి పారు. పట్టణ తెలుగుదేశం పార్టీనాయకులు ముల్లా ఖుద్దుష్ మరమత్తు పనులను పర్యవేక్షిస్తున్నారు. వీలైనంత త్వరగా నీరు అందించాలని ఎన్ఏపి అధికారులను ఆయన కోరారు.

### ఆర్టిసి సిబ్బంది కృషితో

# స్త్రీశక్తి పథకం విజయవంతం

**ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు**



(కనిగిరి ప్రజలకుచేరువ ప్రతినిధి)

రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలు ఉచిత రవాణా సౌకర్యాన్ని పొందుతున్నారని పథకం విజయవంతానికి ఆర్టీసీ సిబ్బంది కృషి చేస్తున్నారని ప్రజా రవాణా శాఖ కమిషనర్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు తెలిపారు. కనిగిరి ఆర్టీసీ డిపోను బుధవారం ఆయన ఆర్ టి సి నెల్లూరు జోన్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి తోకలిసి సందర్శించారు. ముందుగా గ్యారేజ్ ఆవరణలో మొక్కలు నాటారు. డిపోలోని సమస్యలపై ఆరా తీసి సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకంలో ప్రస్తుతం 70 శాతం మంది మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ లక్ష్యాలను అందుకునేలా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. సిబ్బందికి పెన్షను సైతం పెంచామని తెలిపారు. రెవిన్యూ పెంచడం ద్వారా డిపో అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తుందని తద్వారా ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించవచ్చని అన్నారు. ముఖ్యమంత్రి ఆర్టీసీలో ప్రమోషన్ లకు ఆమోదం తెలిపినందున త్వరలో ప్రమోషన్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ డి ఆపరేషన్స్ అప్పలరాజు, ఈ డి జోన్ నాగేంద్ర ప్రసాద్, డి పి టి ఓ సత్యనారాయణ, జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి, డిప్యూటీ సి టి ఎం రవికాంత్, డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం, ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఎం నాయకులు పివి శేషయ్య జన్మదిన వేడుకలు

## జన్మదిన వేడుకలలో పాల్గొన్న చైర్మన్ గఫార్,దళిత,ప్రజాసంఘాల నాయకుల

## పార్టీలో పలు అవమానాలకు గురయ్యా !

## చివరివరకు ప్రజాసమస్యలపై పోరాడతా... జన్మదిన వేడుకల్లో పీవి శేషయ్య



**కనిగిరి, ప్రజలకు చేరువ ప్రతినిధి :** సిపిఎం సీనియర్ నాయకులు పీవీ శేషయ్య 69వ పుట్టినరోజు వేడుకను కనిగిరి అభివృద్ధి కమిటీ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వక్తగా పాల్గొన్న కనిగిరి మున్సిపల్ చైర్మన్ ఎస్ ఎ గఫూర్ మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమ నిర్మాతగా 1980 నుండి శేషన్న సుపరిచితుడని, విద్యార్థి ఉద్యమ కార్యకర్తలను ఆయన తీర్చి దిద్దిన తీరు వలన, నేడు వారు అనేక రంగాలలో రాణించగలిగారని, ఆయన జీవితం ఆదర్శప్రాయం అన్నారు. సభకు అధ్యక్షత వహించిన కనిగిరి అభివృద్ధి కమిటీ వేదిక అధ్యక్షుడు డి మల్లికార్జున రావు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమ నిర్మాణం కత్తి మీద సాము లాంటిదని,నిరంతరం చలనంలో ఉన్న విద్యార్థులను కూడగట్టి, సంఘటితం చేసి, ఉద్యమాలు నిర్వహించడమే కాక,ఆ ఉద్యమాన్ని కాపాడుకునేందుకు ఆయన పడిన తపన, జిల్లాలో ఎస్ఎఫ్ఐ ని నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టేందుకు ఆయన చేసిన కృషి చాలా గొప్పది అన్నారు. అధ్యయనం పోరాటం నినాదాన్ని ఆచరణలో రుజువు చేయడం కోసం కార్యకర్తల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించారు అన్నారు. ఇవన్నీ ప్రజలతో మమేకం కాకుండా సాధ్యం కాదన్నారు. జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు గయాజ్ మాట్లాడుతూ కమ్యూనిస్టుగా తన సొంత ప్రయోజనాల్ని వదులుకొని, ప్రజల ప్రయోజనాలను మిన్నగా భావించి, అహర్నిశలు ప్రజల కోసం తపించి శేషన్న పని చేశారని, నిస్వార్ధ జీవితం గడిపారని ఈ క్రమంలో ఆయనపై కొందరు కొన్ని నిందలు మోపారని వాటన్నిటికీ కాలమే సమాధానం చెప్పిందన్నారు. శేషన్న ప్రోత్సాహంతోనే ప్రజానాట్యమండలి, జనవిజ్ఞాన వేదిక రంగాలలో నాయకత్వ స్థానానికి ఏదిగానన్నారు. చివరగా సన్మాన గ్రహీత పివి శేషయ్య మాట్లాడుతూ ప్రధానంగా ఉద్యమం లోకి రావడానికి ఉన్న నేపథ్యాన్ని వివరించారు. నేరేడుపల్లె యల్లమందారెడ్డి స్వగ్రామం అని, ఆ గ్రామంలో1967 లో పేదలకు భూమి పంచాలన్న ఉద్యమాన్ని అప్పటి నాయకులు గుర్తించలేదని, వారు పెత్తందారుల కొమ్ము కాసారన్నారు. నాటి సిపిఐ కంటే సిపిఎం ఉన్నతంగా భావించి పూర్తి కాలం కార్యకర్తగా 1980లో పనిలోకి వచ్చాను అన్నారు. కానీ ఆచరణలో నాటి సిపిఐ , 1994 నాటి సిపిఎం రెండు పెత్తందారుల పక్షము వహించి భూమి సమస్యను పరిష్కరించకుండా, పేదలకు రెండు పార్టీలు ద్రోహం చేశాయన్నారు. పార్టీ చేపట్టిన ఇళ్ల స్థలాలు, కూలి రేట్ల పెంపుదల, కులవివక్షత సమస్య ,భూమి సమస్య క్యాంపెయిన్ లలో పేదలకు వ్యతిరేకంగా నాడు వాదనలు చేసిన వ్యక్తులే, పదేపదే పార్టీ నిర్మాణాన్ని, క్రమశిక్షణ ను ఉల్లంఘించిన శక్తులే, తదుపరి కాలంలో తనపై అవినీతి ఆరోపణలు చేశాయన్నారు. కనిగిరిలో 2005లో నిర్మించిన ఇల్లు మాఅన్న నాగేశ్వరరావుది అన్నారు . 1980 నుండి 2021 వరకు తనకు సొంత ఇల్లు, స్థలము, పొలం లేదన్నారు . ప్రభుత్వ రాయతీలు ఏ రూపంలో ఉన్న పార్టీ నాయకులు పొందరాదన్న నిబంధనను అమలు చేశానన్నారు..వ్యక్తుల కంటే పార్టీ గొప్పదని భావించి పార్టీ క్రమశిక్షణ చర్యను ఆమోదించి అమలు చేశానన్నారు. కానీ నేడు పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నాయన్నారు. విలువలు పద్ధతులు ప్రమాణాలు లోపించాయన్నారు అంతర్గత సమావేశాల్లో కూడా ప్రశ్నించడం సహించలేని స్థితికి చేరారన్నారు పార్టీ ప్రజలకు దూరంగా జరిగిపోతున్న వాస్తవ స్థితిని చూడ నిరాకరిస్తున్న ధోరణి కనబడుతుందన్నారు. ఏదేమైనా లెఫ్ట్ గా తన ప్రయాణం కొనసాగుతుందని, ప్రజా సమస్యలపై,ప్రయాణం కొనసాగుతుందని, ప్రజా సమస్యలపై, ప్రజల వెంట తుదకంట ప్రయాణం చేస్తానని, ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకులకు, హాజరైన మిత్రులు శ్రేయోభిలాషులకు శేషయ్య ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు గోన దానయ్య, శామ్యూల్, రవి , విజయరామరాజు, శ్రీను ఆర్టిసి, దళిత హక్కుల పోరాటం సమితి జిల్లా కార్యదర్శి పి మోహన్ , ఐ వి నారాయణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన కేపి



**పొదిలి ప్రజలకుచేరువ ప్రతినిధి :** తాడేపల్లి కేంద్ర కార్యాలయం నందు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ,వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మార్కాపురం మాజీ శ్యాసన సభ్యులు గిద్దలూరు నియోజకవర్గం ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి మర్యాద పూర్వకంగా బుధువారం కలిశారు. గిద్దలూరు నియోజకవర్గంలో జరుగుతున్న తాజా రాజకీయ పరిస్థితులగురించి ఇద్దరు చర్చించుకున్నట్లు సమాచారం.

## సోక్ పిట్ పనులు

# పరిశీలించిన అధికారులు





**పొన్నలూరు, ప్రజలకి చేరువ ప్రతినిధి** పొన్నలూరు మండలం సింగరబొట్లపాలెం చౌటపాలెం గ్రామపంచాయతీలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకములో జరుగుతున్న సోప్ పిట్ పనులను డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో మండల ప్రత్యేక అధికారి డి వరలక్ష్మి సాగునీటి సరఫర విభాగం ఎస్ ఈ, గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంకుడు గుంతల నిర్మాణం తనిఖీ చేశారు మరియు సచివాలయ సిబ్బంది తో మీటింగు నిర్వహించడం జరిగింది ఎంపిడిఓ తెలియజేశారు గౌరవ ఎంపిడిఓ డాక్టర్ పి సుజాత సుజాత, డిప్యూటీ ఎంపీడీవో సుబ్రహ్మణ్య ఏపీవో సిహెచ్. వెంకట సుధాకర్ రావు , ఈసీ శానంపూడి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## వేడెక్కిస్తోన్న

# సినిమాటిక్ యూనివర్స్!



లోకేష్ కనగరాజ్ ఖైదీతో సినిమాటిక్ యూనివర్స్ అనే పదం వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఖైదీ విజయం అనంతరం 'విక్రమ్', 'లియో' లాంటి సినిమాలు అదే యూనివర్స్ నుంచి రావడంతో సినిమాటిక్ యూనివర్స్ అనేది ట్రెండింగ్ గా మారింది. అటుపై ప్రశాంత్ వర్మ కూడా 'హనుమాన్' విజయం తో తనకంటూ ఓ యూనివర్స్ ను క్రియేట్ చేసుకోవడంతో? పాన్ ఇండియా వైడ్ మరింత సంచల నంగా మారింది. లోకేష్ తొలుత కార్తీతో ఖైదీని మొదలు పెట్టి అటుపై అదే యూనివర్స్ లోకి అగ్ర తారలను తెరపైకి తీసుకురావడం మొదలు పెట్టాడు. విశ్వ నటుడు కమల్ హాసన్ తో విక్రమ్, అటుపై దళపతి విజయ్ తో లియో చిత్రాలు చేయడం సంచల నంగా మారింది. మరో అరేళ్లు అదే దూకుడు: ఇప్పుడు అదే యూనివర్స్ నుంచి ఖైదీ 2రాబోతుంది. ఇందులో హీరోగా కార్తీ నటిస్తు న్నాడు? అన్నది ఇప్పటి వరకూ ఉన్న అధికారిక సమాచారం. ప్రాజెక్ట్ పట్టాలెక్కేలోపు మరింత మంది బిగ్ స్టార్స్ యాడ్ అయ్యే అవకాశం ఉంది. రోలెక్స్ తరహాలో తన యూనివర్స్ లో స్టార్లను పరిచయం చేసే అవకాశం ఉందన్నది తాజా సమాచారం. మరో ఆరేళ్ల పాటు అదే యూనివర్స్ నుంచి తన సినిమాలన్నీ రిలీజ్ అవుతాయని ప్రకటించడంతో? అంతకంతకు అంచనాలు రెట్టింపు అవుతున్నాయి. దీంతో పాటు రోలెక్స్ టైటిల్తో సూర్యతో మరో సినిమా కూడా చేస్తున్నాడు.

**మార్కెట్ లో యూనివర్స్ వేడి:** టాలీవుడ్ డైరెక్టర్ శైలేష్ కొలను కూడా ఇలాంటి యూనివర్స్ నుంచే వరుసగా క్రైమ్ థ్రిల్లర్ చిత్రాలు చేస్తున్నాడు. తొలుత యంగ్ హీరో విశ్వక్ సేన్ తో హిట్ చేసాడు. అటుపై హిట్ 2ని అడవి శేష్ తో చేసాడు. అనంతరం %-%హిట్ 3%-% లో ఏకంగా నేచురల్ స్టార్ నానినే భాగం చేసాడు. ఇక హిట్ 4ని కార్తీతో తీస్తున్నట్లు ఇప్పటికే ప్రకటన కూడా వచ్చేసింది. అలాగే ప్రశాంత్ వర్మ తేజ సజ్జా అనే యంగ్ హీరోతో హనుమాన్ తీసి హిట్ కొట్టాడు. ఇప్పుడదే యూనివర్స్ నుంచి జై హనుమాన్ చిత్రాన్ని కన్నడ స్టార్ రిషబ్ శెట్టితో చేస్తు న్నాడు. ఇందులో అగ్ర తారాలు కూడా భాగమయ్యే అవకాశం ఉందన్నది తాజా సమాచారం. వాటర్ బాటిల్స్ ఖర్చుతో ఓ చిన్న సినిమా తీయొచ్చు భవిష్యతో అవెంజర్స్ తరహాలో: అలాగే మాలీవుడ్ నుంచి ఇటీవల రిలీజ్ అయిన లోకాచాప్టర్ 1 మంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇందులో మెయిన్ లీడ్ ప్రియదర్శిని పోషించింది. చాలా చిన్నగా మొదలైన ప్రాజెక్ట్ లోకి ప్పుడు ఏకంగా మాలీవుడ్ మెగాస్టారే రంగంలోకి దిగుతున్నారు.

## పాటను పరుగులు పెట్టించిన

# స్వర చక్రవర్తి

అసలు పేరు అప్పారావు. వెండి తెర పేరు చక్రవర్తి. ఎవరు పెట్టారో తెలియదు కానీ వెండి తెరను స్వర చక్రవర్తిగా రెండు దశాబ్దాల పాటు ఏలాడు. దాదాపుగా వేయి సినిమాల దాకా సంగీత దర్శకత్వం వహించి కొత్త రికార్డులు క్రియేట్ చేశాడు. క్లాస్ మాస్ ని ఉర్రూతలూగించిన చక్రవర్తి తెలుగు సినిమా పాటకు కమర్షియల్ ఒరవడి నేర్పాడు. అందరూ చాలా ఈజీగా పాడుకునేలా పాట నడక మార్చేశాడు. అందుకే ఆయనను తెలుగు సినిమా పాటలకు ఎపుడూ ఎపుడూ చక్రవర్తిగానే అభివర్ణించాలి.

**గాయకుడు కావాలని వచ్చి :** ఇక విషయానికి వస్తే గుంటూరు జిల్లాకు చెందిన కొమ్మినేని అప్పారావు 1936 సెప్టెంబర్ 8న పుట్టారు. చిన్ననాటి నుంచే సంగీతం మీద మమకారం ఉంది. అందుకే యుక్త వయసు రాగానే సినీ సీమ వైపే అడుగులు పడ్డాయి. గాయకుడు కావాలని తపనతో మద్రాస్ చేరిన చక్రవర్తి అప్పటికే లబ్ద ప్రతిష్టులు అయిన దిగ్గజ గాయకులు ఘంటసాల వారి వద్ద కొంతకాలం శిష్యరికం చేశారు. పరమానందయ్య శిష్యుల కథ వంటి చిత్రాలలో కోరస్ తో కలిసి గొంతు కలిపాడు. అలా పాటల కోసం ప్రయత్నం చేస్తూ కాలం గడుపుతున్న క్రమంలో గాయకుడుగా అవకాశాలు అయితే పెద్దగా రాలేదు. దీంతో ఏమి చేయాలో పాలుపోని పరిస్థితి ఏర్పడింది.

**సతీమణి ఇచ్చిన సలహాతో :** అయితే అనూహ్యంగా ఆయనకు సంగీత దర్శకత్వం వహించే చాన్స్ వచ్చింది. 1971లో మూగ ప్రేమ చిత్రానికి సంగీత దర్శకుడిగా ఆయనను తీసుకున్నారు అయితే గాయకుడు కావాలా మ్యూజిక్ డైరెక్షన్ చేయాలా అన్న మీమాంసలో ఉన్న చక్రవర్తికి భార్య సంగీత దర్శకత్వం వైపే వెళ్ళమని ఇచ్చిన సలహా మొత్తం జీవితాన్నే మార్చేసింది. ఆ రోజు ఆయనకు కూడా తెలియదు తాను తెలుగు సినీ సీమలో



స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ గా ఏలుతాను అని. అంతే కాదు తెలుగు సినిమా పాటకు పరుగులు నేర్పించి కొత్త ట్రెండ్ క్రియేట్ చేస్తాను అని. మూగ ప్రేమ తరువాత ఆయనకు అవకాశాలు తగ్గినా శోభన్ బాబు హీరోగా వచ్చిన శారద చిత్రం మేలి మలుపు తిప్పింది. ఆ సినిమాలో పాటలు అన్నీ సూపర్ హిట్ కావడంతో తెలుగు సీమలో చక్రవర్తి శకం స్టార్ట్ అయింది.

**హీరోలను స్టార్లు చేశారు :** ఒక సినిమాలో ఆరు పాటలు ఉంటే ఆరూ సూపర్ హిట్ చేసిన ఘనత చక్రవర్తికే దక్కింది. ఎంతో మంది హీరోలకు ఆయన లైఫ్ ఇచ్చారు అన్నది అక్షర సత్యం. కొత్తగా సినీ సీమకు వచ్చిన వారంతా చక్రవర్తి పాటతో టాప్ హీరోలు అయిపోయారు. మూడు నాలుగు జనరేషన్ స్టార్ హీరోలతో పనిచేసిన రికార్డు చక్రవర్తి సొంతం. ఆయన ప్రతిభకు ఆకాశమే హద్దు అని చెప్పాలి. ఒక గీతానికి బాణీ కట్టడంలో చక్రవర్తి స్పీడ్ ని ఎవరూ అందుకోలేరు అని చెబుతారు. కేవలం నాలుగైదు నిమిషాల్లో బాణీలు కట్టి ఈ రోజుకీ సూపర్ హిట్ పాటలు గా చేసిన రికార్డు ఆయనకే ఉంది.

**కారులో కట్టిన బాణి :** అప్పట్లో మల్లెపువ్వు శోభన్ బాబు హీరోగా ఒక మ్యూజికల్ హిట్ మూవీ వచ్చింది. ఆ చిత్రంలోని పాటలు అన్నీ క్లాస్ ఆడియన్స్ కి విపరీతంగా నచ్చేశాయి. అందులో ఈ రోజుకీ ఎవర్ గ్రీన్ సాంగ్ గా ఉన్న చిన్న మాట ఒక చిన్న మాట సాంగ్ కి ఇంటి నుంచి స్టూడియోకు వెళ్ళే దారిలో కారులోనే బాణి కట్టేసిన స్వర చక్రవర్తి ఆయన అని చెప్పుకుంటారు. ఏఎన్నార్ సినీ కెరీర్ లో సూపర్ డూపర్ హిట్ మూవీ అయిన ప్రేమాభిషేకం పాటలను ఆయన కొన్ని రాత్రులు అన్నపూర్ణ స్టూడియోలో ఉండి మరీ అద్భుతమైన బాణీలు కట్టారు. పగలు అంతా మద్రాస్ స్టూడియోలలో బిజీగా ఉంటూ రాత్రికి ఫ్లైట్ ఎక్కి హైదరాబాద్ వచ్చి తెల్లవారు జాము వరకూ ఆ సినిమా మ్యూజిక్స్ సిటింగ్స్ లో పాలు పంచుకునేవారు. అందులో ఉన్న మొత్తం ఎనిమిది దాకా పాటలకు ఏకంగా అరవై ట్యూన్లు ఇచ్చి అక్కినేని వారిని పూర్తి సంతృప్తి పరచిన మీదటనే అందులో నుంచి నచ్చినవి ఎన్నుకున్నారని చెబుతారు. **చెక్కు చెదరదని రికార్డు :** ఈ రోజుకీ చక్రవర్తి పేరు మీద చెక్కు చెదరని రికార్డు ఉంది. 1989లో మొత్తం సినిమాలు 95 దాకా రిలీజ్ అయితే అందులో 66 సినిమాలు ఆయన మ్యూజిక్ డైరెక్షన్లో వచ్చినవే అంటే ఆయన ఎంత పని రాక్షసుడో అర్థం అవుతుంది. ఆయన ఎంతో మంది శిష్యులను సినీ సీమకు అందించారు. చక్రవర్తిలో లేనిది గర్వం. ఉన్నది పాటల మీద వ్యామోహం. అదే ఆయనను అంత పైకి తీసుకుని వచ్చింది. తెలుగు సినిమా రంగం ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉండాల్సిందే. ఈ రోజున వస్తున్న పాటలు చూస్తే ఎవరికీ గుర్తే ఉండవు. కానీ నలభై యాభై ఏళ్ళ క్రితం కట్టిన పాటలు నేటికీ జనాలు పాడుకుంటున్నారు అంటే ఆ గొప్పదనం నిజంగా అయనకే దక్కుతుంది. చక్రవర్తి జయంతి అయిన ఈ రోజు ఆయనకు సినీ సంగీత ప్రియులు అంతా ఘన నివాళి అర్పిస్తున్నారు.

# మెగా ఫ్యామిలీ.. ఈ వారసుడు ఎందుకంత స్పెషల్ అంటే?

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి దంపతులు తాజాగా తల్లిదండ్రులు అయ్యారు. బుధవారం మధ్యాహ్నం లావణ్య పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు ప్రముఖ మెగా ఫ్యామిలీలో సందడి వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి దంపతులు తాజాగా తల్లిదండ్రులు అయ్యారు. బుధవారం మధ్యాహ్నం లావణ్య పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. దీంతో మెగా ఫ్యామిలీ సన్నిహితులు, కుటుంబసభ్యులు, సెలబ్రిటీలు కంగ్రాట్స్ చెబుతున్నారు. అదే సమయంలో అభిమానులు అయితే సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో సందడి చేస్తున్నారు. మెగా కుటుంబానికి మెగా వారసుడు వచ్చాడని పోస్టులు పెడుతున్నారు. కంగ్రాట్స్ అన్న- వదిన అంటూ రచ్చరచ్చ చేస్తున్నారు. బుల్లి వారసుడు చాలా స్పెషల్ అని అభిమానులతోపాటు నెటిజన్లు నెట్టింట



చెబుతున్నారు. అయితే నిజంగా వరుణ్, లావణ్య కుమారుడు స్పెషల్ అనే చెప్పాలి. ఎందుకంటే మెగా మూడో తరంలో ఫస్ట్ అబ్బాయి.. ఈరోజే లోకంలోకి వచ్చిన చిన్నారినే. ఇప్పటికే రెండో తరానికి చెందిన చిరు కుమార్తెలు సుస్మిత, శ్రీజలకు అమ్మాయిలే ఉన్నారు. కుమారుడు రామ్ చరణ్ సతీమణి ఉపాసన కూడా అమ్మాయి క్లీంకారకు జన్మనిచ్చారు. కాబట్టి చిరంజీవికి ముగ్గురు మనవరాళ్లు ఉన్నారు. అలా మెగా మూడో తరంలో అబ్బాయిలు ఎవరూ ఇప్పటి వరకు లేరు. అందుకే అబ్బాయిలు ఉంటే కూడా బాగుంటుందని మెగా ఫ్యామిలీ మెంబర్స్ కొంతకాలంగా కోరుకుంటున్నారు. ఆ నేపథ్యంలో ఇప్పుడు లావణ్య త్రిపాఠి మగబిడ్డకు జన్మనిచ్చి అందరినీ హ్యాపీగా ఫీలయ్యేలా చేశారు. నేడు పుట్టిన కొణిదెల వారసుడు చాలా స్పెషల్ అనే చెప్పాలి. మరి ఆ చిన్నారికి ఏం పేరు పెడతారో ఆసక్తికరం.

PRINTED,PUBLISHED AND OWNED BY NARALA MURALI PRINTED AT SUNDAY PRINTING PRESS, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006.
AND PUBLISHED FROM H NO. 5-212-4, KOTTURU , KANIGIRI, PRAKASAM, ANDHRA PRADESH - 523230 RNI NO : APTEL 2020/80178. CELL : +91 891 934 5606 EDITOR : KUMAR